విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 22, జూన్ 2023

రైతు గర్జనకు తరలిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - శింగనమల : రైతాంగ సమస్యలపై 21న జిల్లా కలెక్టరేట్ ముందు రైతు గర్జన కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో తరిమెల నిదనవాడ సలకం చెరువు చేలేపల్లి కొరివిపల్లి శింగన మల గ్రామాల నుండి ఐచర్ వాహనంలో అనంత పురం కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే రైతు గర్జన సభకు రైతులు, రైతు కూలీలుతరలి వెళ్లారు. రామాంజనేయులు మాట్లాడుతూరీ రైతులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యల పరిష్కారం కోహసం కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నా సందర్భంగా రైతులు కూలీలు తండోపతండాలుగా తరలివచ్చారని, తుంగభద్ర ఎగువ కాలువ హెచ్ ఎల్ సిని ఆధునుకీకరణ చేయాలని, హంద్రీనీవా కాలువ వెడల్పు మరొక సమాంతర కాలువ నిర్మాణాలు చేపట్టాలని అప్పర్ భద్ర, నవలి, కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపాలని, రైతులకు పంట నష్టపరిహారం, గిట్టుబాటు ధరలు, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 10లక్షల ఏక్స్ గ్రేషియా ప్రకటించాలని రైతుల డిమాండ్ల పరిష్కారం కొరకు బుధవారం కలెక్టరేట్ దగ్గర జరిగే మహా ధర్నాకు భారీగా ప్రజలలో స్పందన వచ్చిందన్నారు. స్వరనాగప్ప,శ్రీనివాసులు, దైవత్వం కొరకు ఆ తిన్న కురువ శ్రీనివాసులు, నల్లప్ప, ముని నాగరాజు,రామసుబ్బారెడ్డి,సాలప్ప,సుంకన్న,వీరాంజి,రమేష్,ఆంజనేయులు,రాజశేఖర్ పాల్గొన్నారు.

చేనేత అభివృద్ధికి ప్రాధాన్యత

విశాలాంధ్ర - ఉరవకొండ : రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను కల్పిస్తోందని అనంత పురం ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. బుధవారం ఉరవ కొండలో శివరామిరెడ్డి కాలనీలో ఉరవకొండ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన చేనేత సదస్సులో ఆయన పాల్గొని 25 లక్షల రూపాయల విలువ చేసే పనిముట్లు 139 మందికి పంపిణీ చేశారు. 44,70 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్నచేనేత వర్క్ షేడ్ల నిర్మాణ పనుల కు భూమి పూజ చేశారు. ఉరవకొండ చేనేత క్లస్టర్ అధ్యక్షుడుకొత్త శ్రీనివాసులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చేనేత, జౌళి శాఖ, రాజా రావు, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పజి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జడ్పీటీసీ పార్వతమ్మ, మార్కెట్ యార్డు ఛైర్మన్ సుశీల మ్మ రాష్ట్ర ఎంబీసీ కురుబ, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్లు, వైస్ ఎంపీపీ నరసింహులు, చేనేత కేంద్ర అధికారులు, రాష్ట్ర చేనేత అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, లైసెన్స్ లేని వాహనాలను నియంత్రించండి

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : కర్ణాటక నుండి అక్రమ మద్యం, లైసెన్స్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకొని నియంత్రించండని అనంతపురం జిల్లా ఎస్పీ రామకృష్ణ తెలిపారు. బుధవారం రాయదుర్గం పట్టణం లోని మొలకల్మూరు చెక్ పోస్ట్,వినాయక సర్కిల్, బీటీపీ బైపాస్ రోడ్డు వద్ద తమసిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాయదుర్గం పట్టణానికి కర్ణాటక బార్డర్ దగ్గరలో ఉన్నందున అక్రమ మద్యం అధికంగా తరలిస్తున్నారని, వాహనదారులు కూడా లైసెన్స్ లేని ద్విచక్ర వాహనాలను వాడుకుంటున్నారని, కర్ణాటక నుంచి వస్తున్న అన్ని వాహనాలను తనిఖీలు చేపట్టాలని తమ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ

కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు, పట్టణ సీఐ లక్ష్మన్న, రూరల్ సీఐ యుగంధర్, సెబ్ సిఐజయానాథరెడ్డి, గుమ్మగట్ట ఎస్సై సునీత, దుగ్గిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టి వ్యాధి పై అవగాహన

విశాలాంధ్ర - బొమ్మనహల్ : మండలంలోని కొలగణహాల్లి గ్రామంలో డాక్టర్ గీత భార్గవి ఆదేశాల మేరకు జాతీయ కుష్ఠ నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో కుష్ఠ వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమం వైద్య సిబ్బంది నిర్వహించారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ మైకో బాక్టీరియమ్ లెప్రే అనే సూక్ష్మజీవి ద్వార,చర్మానికి, నరాలకు సోకే అతి సామాన్యమైన వ్యాధి స్పర్శ లేని రాగి రంగు మచ్చలు కుష్ఠ వ్యాధిగా గుర్తించవచ్చు. ఈ వ్యాధిని బహుళ ఔ శ్ష ద చికిత్స ద్వార (6నెలల నుండి 12నెలలు) నయం చేయవచ్చు.ప్రజలకు అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ ,ఆశా గిరిజ నాగమణి పాల్గొన్నారు.

గ్రంథాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పుట్లూరు : మండల కేంద్రంలోని గ్రంథాలయమును జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ వార్షిక పనికి చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రికార్డ్స్ ను పరిశీలించి గ్రంథాలయం నందు పుస్తకములు క్రమబద్ధీకరణంగా పెట్టుకోవాల్సిందిగా గ్రంథాలయాధికారి జయరాములు కు సూచించడం జరిగినది.అనంతరం రమ మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులతో మాట్లాడి డిమాండ్ బుక్స్ మీకు కావలసినప్పుడు గ్రంథాల అధికారికి చెప్పి కావాల్సిన పుస్తకాలు లిస్టు మా కార్యాలయం పంపిస్తే ఆ పుస్తకాలు కొనుగోలు చేసి మీ గ్రంథాలయంకు పంపిస్తామని తెలిపారు.

తాడిపత్రి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న గ్రంథాలయంను బుధవారం గ్రంథాలయ కార్యదర్శి శ్రీమతి పి రమ ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటగా పలు రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ మెంబర్ షిప్ పెంచాలని, గ్రంథాలయసెస్ పూర్తిగా వసూలు చేయాలని, పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉంచాలని, విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సలహాలు సూచనలు చేశారు.గ్రంథాలయాధికారి బి. రవికుమార్ నాయుడు పాల్గొన్నారు.

కబ్జాలు,దౌర్జన్యాలు చేసే చరిత్ర కాదు మాది

విశాలాంధ్ర-ఉరవకొండ : అనంతపురం సమీపంలో కురుగుంట పొలాల్లో ప్లాట్లు యొక్క వివాదంలో ఇతరుల భూమిని తాము కబ్జా చేసినట్లు కొంతమంది వ్యక్తులు ఆరోపించడం వాటిని మీడియాలో కొంతమంది ప్రచురించడం జరిగిందని అయితే మా కుటుంబం ఎప్పుడు కూడా భూ కబ్జాలు దౌర్జన్యాలు చేసిన చరిత్ర లేదని ఎమ్మెల్సీ వై. శివరామి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కురుగుంట పొలాల వివాదం విషయంలో అనవసరంగా తన పైన తన కొడుకు భీమిరెడ్డి పైన వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు 2018 సంవత్సరంలో కురుగుంట పొలాలకు సంబంధించి కాబూల సాహెబ్ వద్ద సర్వే నంబర్ 102లో 1.50 ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్-ఊడా చేయించుకోవడం జరిగిందని అయితే కాబులా సాహెబ్ వారసుల మధ్య భూమి యొక్క వివాదం కొనసాగుతుందని ఈ విషయంలో అనవసరంగా తమ పేర్లను కొంతమంది ప్రస్తావించడం తగదన్నారు దీనిపై తమ ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి భూమిని విక్రయించిన కాబూల సాహెబ్ కూడా ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడారు. తమకు సంక్రమించిన భూమిని 2018 సంవత్సరంలో సర్వే నెంబర్ 102లో 1.50 ఎకరాలను భూమిని శివరాంరెడ్డికి విక్రయించడం జరిగిందని తెలిపారు. శివరామి రెడ్డి కొనుగోలు చేసిన భూమిలో కొంతమంది తమ ప్లాట్లు ఉన్నాయని ముందుకు వస్తున్నారని దీనిని తాము కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఎమ్మెల్సీ శివరామి రెడ్డి, ఆయన కొడుకు భీమిరెడ్డి ఎలాంటి దౌర్జన్యాలుకు కానీ భూకబ్జాలకు గానీ పాల్పడలేదని వారు తెలిపారు.

వాహనాల పార్కింగ్ పై వేలం పాట

విశాలాంధ్ర - తాడిపత్రి : మండలంలోని కోనరంగనాథ స్వామి దేవస్థానము వద్ద వాహనము లకు పార్కింగ్ రుసుములు వసూలు చేసుకొను హక్కును ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు సదరు దేవస్థాన ఆవరణములో దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలం నిర్వహించ బడునని ఈవో సుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో చెప్పారు. ఆయన మాట్లాడుతూ వేలం షరతులు హిందూదేవ దాయ ధర్మాదాయ శాఖ చట్టము 30/87 మేరకు లోబడి జరుపును. షీల్డు టెండరు ద్వారా పాల్గొనదలచిన వారు ఒక్కొక్క టెండరు ధరఖాస్తు 5వేలు రూపాయలు చెల్లించి తమ అర్జీలను ఈనెల 20 తేదీన కార్య నిర్వహణాధికారికి సమర్పించవలెను. సదరు టెండరు దారులకు అదే రోజు ఉదయం 11గంటలకు దరఖాస్తులు అందజేయబడతాయి. టెండరు దారుడు తన దరఖాస్తుతో పాటు 5వేల రూపాయ లకు డి.డి.ని కార్యనిర్వహనాధికారి, కోనరంగనాథస్వామి దేవస్థానము, ఆలూరు పేరిట తీసుకొని ఈనెల 22వ తారీకు సాయంకాలం 4-00 గంటల లోపల దేవస్థానము కార్యాలయం వద్ద తమ సీల్డు టెండర్లను టెండరు బాక్సులో సమర్పించవలెను. ఈనెల 23వ తేదీ జరుగు బహిరంగం వేలమునకు హాజరు కావాలని చెప్పాడు.

సాగు, తాగు నీరు కావాలంటే నిరంకుశ పాలనపై ఉద్యమం ఉధృతం చేయాల్సిందే...

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : రాష్ట్రంలో దున్నపోతు ప్రభుత్వం రాజ్యమేలుతోందని సాగు,తాగు నీరు కావాలంటే అన్ని వర్గాలు ఉద్య మించక తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ పిలుపునిచ్చారు. కర్నాటకలో అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టుల నిర్మాణాలను బేషరతుగా ఆపాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, హంద్రీనీవా ద్వారా 10వేల క్యూసెక్కుల నీరు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతు గర్జన పేరుతో భారీ ధర్నా నిర్వహిం చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామకృష్ణ తో పాటు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తులసిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుకు ఖరీఫ్ సీజన్లో 5 వేలు, రబీ సీజన్లో 5వేలవెరసి ప్రతిఏటా 10వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. అయితే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కనీసం ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతు లకు పరిహారం అందించలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వ తీరు దున్నపోతు మీద వాన కురిసిన చందంగా తయారైందని పక్క రాష్ట్రాన్ని చూచి బుద్ధి తెచ్చుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆకాల వర్షాలు పడి అన్ని రకాల పంటలు పూర్తిగా నష్టపోయి రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని సీఎం జగన్ కనీసం ఏ ఒక్క రైతును పరామర్శించిన పాపాన పోలేదని మండి పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరూ ఆలోచించాలని తమను వేదిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని బానా కట్టెలతో తరిమి కొట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.లక్షల ఎకరాల్లో రైతులు నష్టపోయారని సీఎం జగన్ ఏనాడూ పొలానికి వెళ్లి రైతు దయనీయ స్థితిని చూడలేదని దుమ్మెత్తి పోశారు. తాను అధికారంలోకి వస్తే హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి 10 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం పెంచుతానని నమ్మబలికి ఓట్లు దండుకున్న వైఎస్ జగన్ నేడు హామీని మరచి రైతుల నోట్లో మట్టి కొట్టాడని ఏకరువు పెట్టారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉరవకొండలో హంద్రీ నీవాకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు భూమి పూజ చేశాడని చంద్ర బాబు నాయుడు దాన్ని ప్రారంభించాడని రామకృష్ణ గుర్తు చేశారు. హంద్రీనీవా ద్వారా ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి

ఉండగా వైసిపి ప్రభుత్వం ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని నిప్పులు చెరిగారు.సీఎం జగన్ రాష్ట్రంలో ఒక్క పిల్ల కాలువ కూడా త్రవ్వలేక పోయాడని గండికోట రిజర్వాయర్ లో నిండుగా నీరు ఉండడమే ఇందుకు నిదర్శనమన్నారు. పథాని మోదీ సీఎం జగన్ లు అదానీకి ఊడిగం చేస్తున్నారని స్మార్ట్ మీటర్లను అదానీకి అప్పజెప్పారని ధ్వజమెత్తారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు, రైతులు, ప్రజలు ఏకమై జగన్ ప్రభుత్వం మెడలు వంచాలన్నారు. సాగునీటి సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించక తప్పదని ఐక్య పోరాటంతోనే సాధ్యమని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ మాట్లాడుతూ కర్నాటకలో అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టులు నిర్మిస్తే రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు చుక్క నీరు దక్కదని రైతులందరూ ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం లేకపోతే తిండిగింజలు ఉండవని రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో దివంగత కమ్యునిస్టు నేతలు వికే ఆదినారాయణ రెడ్డి, ఇదుకల్లు సదాశివన్ రాయలసీమకు కృష్ణా జలాలు తరలించాలని వివిధ రకాల పోరాటాలు చేశారని ఆస్ఫూర్తితో కమ్యునిస్టు పార్టీలు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాయన్నారు. ఫలితంగా నేడు కృష్ణా జలాలు రాయల సీమకు తరలి వచ్చాయని గుర్తు చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారయణ స్వామి, మల్లికార్జున, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, రంగయ్య,రమణ, నారాయణ స్వామి, గోపాల్, సంతోష్ కుమార్, రాజేష్ గౌడ్, చిరంజీవి,నాగరాజు, వీరభ్రస్వామి, నాగార్జున, మల్లికార్జున,పెద్దయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, ఎపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, నియోజక వర్గం కార్యదర్శులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాది మంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యోగా మన భారతీయ వారసత్వ సంపద

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురంలోని ఆడిటోరియం గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ శ్రీదేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ రఘునందన్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం హాజరయి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ యోగాతోని సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మానసిక ఒత్తిడి నుంచి సంపూర్ణ మానసిక ఆరోగ్యం లభిస్తాయని, యోగ, ధ్యానం మన భారతదేశ పూర్వీకులు మనకు అందించిన అతి గొప్ప సంపదలని, ప్రపంచము లో చాలా దేశాలు యోగ ప్రక్రియను తమ దైనందిన జీవితాలలో భాగం చేసుకుని మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉన్నారని, అందుకే ప్రతి వైద్య విద్యార్థి ప్రతి రోజు కనీసం ఒక గంట యోగాను అభ్యసించాలని తెలిపారు. తర్వాత యోగా గురువు రవి ఆధ్వర్యంలో వైద్య ఉపాధ్యాయులు, మెడికోలు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య విభాగాధిపతి డాక్టర్ గీత, ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సరళ, అనాటమీ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, మల్లికార్జున, 2కె 22,2కె 21,2కె 20 బ్యాచ్ మెడికోలు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : యోగ మానవాళి జీవనాడి అని ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి. దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఓటిపిఆర్ఐ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ..మానసిక ఒత్తిడి నియంత్రణ, శారీరకద్రత్వం, వివిధ రుగ్మతలు నిర్మూలనకు యోగ ఔషధం వంటిదని అన్నారు. వివిధ యోగాసనాలను ప్రిన్సిపల్ గోపీనాథ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విడపనకల్లు : పాల్తూరు, కరకముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక యుగంలో నిద్ర లేచింది. మొదలు పడుకునే వరకు బతుకు జీవన పోరాటంలో విశ్రాంతి అనేదే లేక ఎన్నో శారీరక, మానసిక, సామాజిక అనారోగ్య రుగ్మతలకు గురవుతూ ఆస్పత్రుల చుట్టూ తిరిగుతున్నారన్నారు. వీటన్నిటి నుంచి ఉపశమనం కలిగించే దివ్య ఔషధమే యోగా అని అన్నారు.శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. పిడీలు శ్రీనివాసులు,మంజునాథ్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

శెట్టూరు : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, మండల విస్తరణ అధికారులు రఘురామరాజు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగాను జీవితంలో భాగం చేసుకోవా లని, చదువులో ఏకాగ్రతకు ధ్యానం భాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఒత్తిడిని జయించాలంటే యోగా ద్వారానే సాధ్యపడుతుందన్నారు. అనంతరం యోగ విద్యార్థుల చేత ప్రాణాయామం, ధ్యానం, యోగాసనాలు, సూర్య నమస్కారాలు చేయించి వాటి ప్రాముఖ్యతను వాటి వల్ల శరీరానికి జరిగే ఉపయోగాలను క్షుణ్ణంగా తెలియజేశారు. ప్రధానోపా ధ్యాయుడు ఫిరోజ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి వ్యాసరావు, పీఈటి ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు దివాకర్ రెడ్డి, రవి కిరణ్, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంవైద్యం : శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య మాచి రెడ్డి రామకృష్ణా రెడ్డి, రెక్టార్ ఆచార్య ఏ.మల్లికార్జున రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వి. లక్ష్మయ్య, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. కృష్ణకుమారి, బీ.ఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ఆర్ సదాశివ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్.రామచంద్ర, ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. .సోమశేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్.ఆచార్య ఎం.వి. శ్రీనివాసన్, ఎన్.ఎస్.ఎస్ ఎస్కేయు యోగా డే-2023 కన్వీనర్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.చాగంటి రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు అని పేర్కొన్నారు. అలాగే కరోనా తరువాత మానవ జీవితంలో ఎన్నో మార్పులు వచ్చాయి ప్రతి ఒక్క రూ రోజు ఎదో ఒక కారణాలతో మానసికంగా ఎంతో కుంగిపోతుంటారు కావునా ప్రతి ఒక్కరూ మీ నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. బుధవారం ప్రపంచలో 195 దేశాలకు పైగా యోగా దినోత్సవాన్ని నిర్వహించుకొంటున్నారని, అలాగే ఈ సంవత్సరం " లియోగా ఫర్ వసుదైవ కుటుంబకంలి " అనే నినాదంతో మనం యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని పేర్కొన్నారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు టి.హేమంత్ కుమార్,అనిత, సత్యసౌమ్య, వెంకటరమణ, డాక్టర్.సత్యనారాయణ, ధనుం జయ, జవహర్ సురేంద్ర,దాదాపు 200 మందికి పైగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థినీ విద్యార్థులు యోగాసనాలను వేశారు.

అనంతపురం వైద్యం : ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవి ద్యాలయం బుధవారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అనంతపురం బళ్లారి రోడ్‌లో ఉన్న సిఆర్ఐటిలోని తాత్కాలిక ప్రాంగణంలో నిర్వహించింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ఎ కోరి, డీన్ ఇంచార్జ్ ఆచార్య రామ్ రెడ్డి, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టెంకాయ చెట్టుపై పడిన పిడుగు

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురంలో ఉరుములు, ఈదురుగాలులు, మెరుపులతో మంగళ వారం రాత్రి తేలికపాటి వర్షం కురిసింది. ఆ గ్రామంలో ఒక టెంకాయ చెట్టుపై పిడుగు పడడంతో ఉవ్వెత్తున మంటలు చెలరేగాయి. ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - బొమ్మనహల్ : పశు బీమా పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ డిడి వెంకటేశులు ఏడి నాంచా రయ్య, డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం బొమ్మనహళ్ వైకెపి కార్యాలయంలో పశుబీమా పథకంపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, దుక్కి దున్నే పశువులకు బీమా చేసుకోవచ్చునని తెలిపారు. తెల్లకార్డు కలిగిన రైతులకు 80శాతం రాయితీ, తెల్లకార్డు లేని వారికి 50శాతం రాయితీ ఇవ్వనున్నట్లు చెప్పారు. వ్యాధి వల్ల ప్రమాదం ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపోయిన పశువులకు బీమా పొందవచ్చునని తెలిపారు. పశువులకు చికిత్స కోసం వైఎస్సార్ సంచార పశు వైద్యశాలను వినియోగించుకోవాలని సూచించారు. పశువుల చికిత్స కోసం టోల్ ఫ్రీ నంబర్ 1962నుసంప్రదించాలన్నారు. కార్యక్రమంలో గోపాల మిత్రు సిబ్బంది సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ నమోదు చేయించుకోండి

విశాలాంధ్ర - శింగనమల : వ్యవసాయ శాఖలో ప్రధానమంత్రి కిసాన్ పథక మునకు సంబంధించి రైతులుఈ కేవైసీ చేసుకోని వారి జాబితా తమతమ రైతు భరోసా కేంద్రాలలో కలదని, రైతులు ప్రధానమంత్రి కిసాన్ పథకమునకు సంబంధించి ఈ కేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు వ్యవసాయ సిబ్బందిని కలిసి తక్షణం ఈ కేవైసీ చేయించుకోవాలని,ఈ కేవైసీ చేయించుకోని వారు

మండల వ్యాప్తంగా 1519 మంది రైతులు ఉన్నారని, కావున వెంటనే రైతులు వ్యవసాయ సిబ్బందిని కలిసి ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు.

జెఎన్టీయుకు ఎన్‌బిఏ అక్రిడేషన్

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాలకు 03 సంవత్సరాల పాటు ఎన్‌బిఏ (నేషనల్ బోర్డ్ అఫ్ అక్రిడేషన్) గుర్తింపు పొందాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. సుజాత తెలిపారు. ఈ గుర్తింపు 2025 సంవత్సరం వరకు ఉంటుందని తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు, కళాశాల భోధన, భోధనేతర సిబ్బంది సహాయంతో ఈ గుర్తింపు సాధించగలిగామని తెలిపారు. కళాశాల సిబ్బందికి , వర్సిటీ అధికారులకు ప్రిన్సిపాల్ పి. సుజాత ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, భోధన భోధనేతర సిబ్బందికి ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన, రెక్టార్ ఆచార్య యం. విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్అభినందనలు తెలిపారు.

తహసిల్దార్‌గా ఓబులేసు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర- బెలుగుప్ప : మండల తహసిల్దార్‌గా దాసరి ఓబులేసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పనిచేస్తున్న ఓబులేసును పదోన్నతిపై బెలుగుప్ప మండల తహసిల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తారని భరోసా ఇచ్చారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - బెలుగుప్ప : జగనన్న ఇళ్ల కాలనీలలో లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి అందించాలని నోడల్ ఆఫీసర్ శంకరయ్య బుధవారం అధికారులను ఆదేశించారు.మండల బెలుగుప్ప మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఇళ్ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. అన్ని గ్రామాల సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో మూడు రోజులపాటు క్యాంప్ నిర్వహించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించాలని ఆదేశించారు.

ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - రాప్తాడు : మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్లో 7, 8, 9 తరగతులకు సంబంధించి ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ పద్మజాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 26వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 28వ తేదీన స్థానిక మోడల్ స్కూల్లో అర్హత పరీక్ష ఉంటుందని, మెరిట్, రోస్టర్ ప్రకారం సీట్లు ఎంపిక చేస్తామన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 22, జూన్ 2023

విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-కదిరి : విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ కదిరి ఆర్డీవోకు సీపీఐ పట్టణ సమితి నాయకుడు మధు నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. సీపీఐ పట్టణ నాయకులు మధు నాయక్, మనోహర్‌లు మాట్లాడుతూ కరోనా మహమ్మారి తో పోరాడి ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో ప్రజలు కొట్టు మిట్టాడుతుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన కరెంట్ చార్జీలు, అప్రకటిత కరెంట్ కోతలు విధించడంతో, ట్రూ ఆఫ్ ఛార్జిల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడంతో పేద వారి బ్రతుకులు కరెంటు తగిలిన కాకిలా విల విల లాడుతున్నాయని విమర్శించారు.తాము అధికారంలో వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని రెండు వందల యూనిట్ల లోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికిన జగన్ సర్కార్ నాలుగు ఏండ్లలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపి ప్రజలను మరింత కష్టాల్లోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలతో రాష్ట్రాన్ని అందాకారంలోకి నెత్తివేసి సోలార్ ప్రాజెక్టులను ఆదాని, అంబానీ కంపెనీలకు ధారాదత్తం చేసి ప్రజలనుండి విద్యుత్ చార్జీలు ముక్కుపిండి వసూలు చేయదాన్ని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన స్వార్ధ ప్రయోజనాల కోసం విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఖరీదు రూ.10వేలు ఉంటే రూ.31వేలకు కొనుగోలు చెయ్యడం దారుణమన్నారు. పక్కనున్న రాష్ట్రాలలో పెరగని విద్యుత్ ఛార్జీలు ఏపీలో ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో దాదాపు 1.89 లక్షల (ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల) మంది వినియోగ దారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో 13,500 కోట్ల వృధా ఖర్చుకు రాష్ట్ర ప్రజలపై మరోమారు కరెంట్ చార్జీలు పెంచడానికి రాష్ట్రప్ర భుత్వం సన్నద్ధం అవుతుందని ప్రజలు అందరు ముక్తకంఠ ంతో వ్యతిరేకించాలని కోరారు.పట్టణ నాయకులు కుటాగుల శంకర, ప్రసాద్, రమణ, ఆటో యూనియన్ నాయకులు పట్నం శామీర్ సలాం భాష వెంకట్ గణేష్ ఆటో శీను నాయకులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు ఇచ్చేవరకు ఉద్యమాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర - కొత్తచెరువు : అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చేంత వరకు తమ పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. గత పది రోజులుగా కొత్తచెరువు సమీపంలోనే పుట్టపర్తి రోడ్లో 483 సర్వేనెంబర్‌లో నల్ల కొండ వద్ద వేలాది మందితో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేసుకొని అక్కడే వంటావార్పు చేసుకుని నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు ఆ సమస్యను పరిష్కరించాలని, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, తాహసిల్దార్ రామాంజనేయరెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి గుడిసెలు వేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. సీపీఐ నాయకులు గుడిసెలు వేసిన పేద ప్రజలతో వారు మాట్లాడే వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సీపీఐ నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ కార్మికులు పేదలు అద్దె ఇంటిలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని, జిల్లాలోనే వివిధ మండలాల నుండి ఇక్కడికి వలస వచ్చి జీవిస్తున్నారని, వారు అద్దె చెల్లించడానికి స్తోమత లేదని తక్షణమే వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని, లబ్ధిదారులు దాదాపు 3,000మంది వరకు ఉన్నారన్నారు. జూలై మూడవ తేదీ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని లబ్ధిదారులతోపాటు నిర్వహించి వారి యొక్క అర్జీలను అక్కడ అధికారులకు అందజేస్తామన్నారు. అంతవరకు ఇక్కడ వేసిన గుడిసెలు తొలగించేది లేదని వారు తెలిపారు. ఆర్డీవో భాగ్యరేఖ మాట్లాడుతూ జులై ఒకటవ తేదీ నుండి 31వ తేదీ వరకు జగనన్న సురక్షిత పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, మీ ఇంటి వద్దకే రెవిన్యూ అధికారులు సచివాలయం అధికారులు వచ్చి సర్వే నిర్వహించి మీ వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి 90 రోజుల లోపల ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు జిల్లాలోనే వివిధ మండలాల నుండి వచ్చినందున ఆయా డివిజన్ ఆర్డీవోలు కూడా ఈ విషయాన్ని తెలియజేస్తామన్నారు.కొత్తచెరువు పుట్టపర్తి మండలాల ఎస్సైలు లింగన్న దాదా పీర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.పుట్టపర్తి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గంగాధర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రమణ, సహాయక కార్యదర్శి వెంకటనారాయణ, కుళ్లాయప్ప, సీపీఐ పట్టణ కార్యదర్శి గౌస్‌లాజం,మహిళా సంఘం నాయకురాలు రమణమ్మ, ఈశ్వరమ్మ, ఆదిలక్ష్మమ్మ, సీపీఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జైన్ పబ్లిక్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

విశాలాంధ్ర - కదిరి : పట్టణంలోని జైన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం సీబీఎస్సీ అనుమతులు లేకపోయినా అక్రమంగా చేస్తున్నా అడ్మిషన్లను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. పాఠశాల యాజమాన్యం లోపలికి రానీకపోవడంతో గేట్లు దూకి పాఠశాల ఆఫీస్ రూమ్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భముగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జైన్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం సీబీఎస్సీ అనుమతులు లేకపోయినా అనుమతులు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులను మోసగించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కన్నా వివిధ రకాల ఫీజుల పేరుతో ఎక్కువ ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల దోపిడీ చేస్తున్నారని వారు తెలిపారు. జైన్ స్కూల్ యాజమాన్యం అర్హత కల్గిన అధ్యాపకులు ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో ప్రదర్శించకుండా ప్రభుత్వ నిబంధనలకు తుంగలో తొక్కారని అన్నారు. స్కూల్లలోనే పుస్తకాలు, షూ, టై, బెల్ట్, యూనిఫామ్‌లు అమ్ముతున్నారని అలా చేయడం నిబంధనలకు విరుద్ధమని వారు అన్నారు. సీబీఎస్ఈ అనుమతులు లేకపోయినా ఉన్నాయని మోసం చేస్తున్న జైన్ స్కూల్ యాజమాన్యంపై జిల్లా విద్యాశాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా పాఠశాల యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకుని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని జిల్లా విద్యాశాఖాధికారులను కోరారు. చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లజోడు పవన్, సహాయ కార్యదర్శి శేషమహేంద్ర, నాయకులు వేణు, హేమంత్, రవి, బాదుల్లా పాల్గొన్నారు.

బాల భవితకు భాగస్వామ్యం అంగన్వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర - ధర్మవరం : ఆటల పాటలతోనే విద్య లభిస్తుందని, బాల భవితకు భాగస్వామ్యం అంగన్వాడీ కేంద్రాలే నని, సిడిపిఓ-లక్ష్మీ ,సూపర్వైజర్ అరుణమ్మలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుర్గా నగర్ సెక్టార్ నందు సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో సిడిపిఓ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే, జన బాగిదారి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డ్ కౌన్సిలర్ ఎల్లయ్య హాజరు కావడం జరిగింది. కౌన్సిలర్ అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రయోజనాలను వివరించారు. తదుపరి ప్రీ స్కూల్ పిల్లలకు సర్టిఫికెట్లను ప్రధానం చేసి, ప్రైమరీ స్కూలుకు పంపుతున్నట్లు సిడిపిఓ లక్ష్మీ తెలిపారు. సిడిపిఓ లక్ష్మీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే సేవలు సరుకు వివరాలను తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపించడం వల్ల, పిల్లలకు విద్య పట్ల ఆసక్తి కలుగుతుందని, అదేవిధంగా బొమ్మలతో ఆటలాడటం వలన పిల్లలలో చిన్న కండరాలు, పెద్ద కండరాలు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు పిల్లలకు క్రమశిక్షణ మంచి నడవడిక మంచి అలవాట్లు అలవడుతాయని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. దుర్గా నగర్ సెక్టార్ అంగన్వాడి టీచర్లు.. మమత,అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఉచిత విద్యను అమలు పరచండి

విశాలాంధ్ర - పుట్టపర్తి : అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అమలు పరచాలని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల వ్యవహరిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి పిల్లలకు ఉచిత విద్య అంది ంచేందుకు 2018 మే నెలలో అప్పటి అధికారులు ప్రత్యేక సర్కులర్ జారీ చేయడం జరిగిందన్నారు.ఆ సర్కులర్ నిబంధన మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ ఉచిత విద్య అందుతోందన్నారు. ఈ సంవత్సరం నిబంధనలకు అనుగుణంగా సత్యసాయి జిల్లాలోని అక్రిడిటేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. డిఈఓ సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు సూచనల చేయాలని కోరుతున్నామన్నారు.

మూర్ఛ వ్యాధిగ్రస్తురాలు ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆమడగూరు : మండల పరిధిలోని నిలువురాతి పల్లి గ్రామానికి చెందిన మీరాల జయమ్మ (37) సంవత్సరాల మహిళ గత 16సంవత్సరాల నుండి మూర్ఛ వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గత రెండు రోజుల క్రితం ఇంటిలో ఎవరు లేని సమయంలో మోర్ఛ వ్యాధికి ఉపయోగించే మాత్రలను అధిక సంఖ్యలో వేసుకొని అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను భర్త శివయ్య, కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించిందని, దీనిపై ఆమడగూరు ఎస్ ఐ. వెంకటనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతోందని ఎస్. ఐ.తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర - కొత్తచెరువు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఈఓలు జయచంద్ర సుధాకర్ తెలిపారు. వీరికి హెచ్ ఎం నుండి ఎంఈఓ లగా ప్రమోషన్ రావడంతో స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కె.జయరాం వారిని ఘనంగా సన్మానించారు. కొత్తచెరువు ఎంఈఓగా జయచంద్ర బాధ్యతలు తీసుకోగా పెనుగొండ ఎంఈఓగా సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. ఇందుకు ఆయన ఇక్కడ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు నిరుద్యోగులు గ్రంథాలయాలను ఉపయో గించుకోవాలన్నారు. ఇక్కడ వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు నవలలు పత్రికలు అందుబాటులో ఉంటాయని వీటిని ఉపయోగించుకోవాలన్నారు. మండలంలోని ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల చేత గ్రంథాలయం సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని అవగాహన కల్పిస్తామన్నారు.రిటైర్డ్ హెచ్ఎం వెంకన్న, రిటైర్డ్ ఎంపీడీవో మహమ్మద్, అటెండర్ వెంకటరమణ, వైసీపీ నాయకుడు వాల్మీకి శంకర్, ప్రభాకర్, మునీరు, తదితరులుపాల్గొన్నారు.

ప్రపంచం అంతా ఒక "వసుదైవ కుటుంబం"

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లా ఎస్పి మాధవ్ రెడ్డి సమక్షంలో, జిల్లా పోలీసు కార్యాలయం పుట్టపర్తి నందు ప్రపంచ యోగ దినోత్సవం-2023ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగాగా హాజరుఅయిన ఎస్పి మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక సమాజంలో యోగ కొన్ని వందల సంవత్సరాల నుండి అంతర్భాగం అయినదని, యోగ యొక్క గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్య సమితిలో సంవ త్సరంలో అత్యధిక పగులు కలిగిన జున 21ని ప్రపంచ యోగా దినోత్సవంగా జరపాలని 2014లో ప్రవేశపెట్టిన ప్రతిపాదనను 2014 డిసెంబర్ 11వ తేదీన ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ అత్యధిక మెజారిటీతో ఆమోదించింది. ఈ సందర్భంగా 2015 నుండి ప్రతి సంవత్సరం జూన్ 21ని ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరుపుకుంటున్నాం. అని ఈ సంవత్సరం థీమ్ వసుదైవ కుటుంబం అనేది భారతీయతత్వంలోనే ఉందని, కావున ప్రతి ఒక్కరూ ప్రపంచం అంత కూడా తమ కుటుంబంలా భావిస్తూ తాము చేసే పని వల్ల ఇతరులకి హాని కలగకుండా ఉండేలా చూసుకుంటూ, ప్రపంచం అనే కుటుంబం లో అందరూ కూడా పక్క వారిని వారి కుటుంబ సభ్యులగా భావిస్తూ, వారికి తోడ్పడూ అందివ్వాలని తెలియజేసారు. అలాగే యోగని ప్రతి ఒక సిబ్బంది వారి జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, యోగతో మనిషికి మంచి ఆరోగ్యం, తద్వార మంచి ఆలోచన, మంచి ఆలోచన నుండి మనిషికి గొప్ప జీవన శైలి అలవడు తుంది అని తెలియజేసారు. సమాజంలో ప్రస్తుత పరిస్థితుల వల్ల యోగ ప్రాముఖ్యత పెరుగుతుందని తెలియజేశారు. అనంతరం స్థానిక యోగ గురువు రాఘవేంద్ర ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది 250మంది సామూహిక యోగాసనాలు చేశారు. ఎస్పీతో పాటు పుట్టపర్తి ఎస్డిపిఓ వాసుదేవన్, ఏఆర్ డిఎస్పి విజయ్ కుమార్, సిఐ బాలసుబ్ర మణ్యం రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆర్ఐలు టైటస్, శ్రీశైలం రెడ్డి, నారాయణ, ఆర్ఎస్ఐ రాజు, వెంకటేశ్వర రావు, ప్రదీప్ సింగ్, ఇతర పోలీస్ సిబ్బంది, మహిళ పోలీసులు, హోంగార్డు సిబ్బంది హాజరు అయ్యారు.

చైతన్య రథయాత్రను విజయ వంతం చేయాలి

విశాలాంధ్ర - నల్లమాడ : ఈ నెల 24 వతేది న పుట్టపర్తి పట్టణ కేంద్ర లో నిర్వహించే చైతన్య రథ యాత్రను విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ మినీ మెనిఫెస్టోను ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు భవిష్యత్తు కు గ్యారంటీ చైతన్య రథయాత్రను ప్రారంభోత్సవం చేయునున్నట్లు తెలిపారు. నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పండ్ల తోటల పెంపకం పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - అమడగూరు : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం ఎం.పి.డి.ఓ. మునెప్ప, ఏపీఓ అమరావతి అధ్యక్షతన మండలంలోని రైతులకు ఈ సంవత్సరం పండ్ల తోటల మొక్కలు నాటుకొను రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సూపర్వైజర్లు, టి ఏ లు, ఎఫ్ ఏ లు,డి, ఈసీలు, మండల రైతులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణం దర్గా పేటకు చెందిన ఖలీల్ కుమార్తె(04) కూతురు గత పది రోజుల క్రితం ఇంటి దగ్గర నుంచి తప్పిపోయినది. ఇప్పటికి కూడా ఆచూకీ దొరకక పోవడంతో వారి ఇంటికి వెళ్లి ధైర్యంగా ఉండండి అని భరోసా కల్పించారు. అనంతరం పోలీసులకు ఫోన్ చేసి బాలిక గాలింపు ముమ్మరంగా చేపట్టాలని కోరారు. దర్గా పేటకు చెందిన రహీం భార్య పర్వీన్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకొంటు ఉండగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. ఆమెతో పాటుగా సూర్యనారా యణ, సోమశేఖర్, త్రివేంద్ర నాయుడు, సుబ్రహ్మణ్యం, మారుతి ప్రసాద్, బాబుల్ రెడ్డి, వాసుదేవరెడ్డి, సనావుల్లా, వీరచిన్న, నిసార్, ఫయాజ్, షాలు ,దాదు,వీరచిన్న, చౌడప్పతదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల అక్రమ అరెస్ట్

విశాలాంధ్ర - హిందూపురం : కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవ్ సింగ్ చౌహన్ బుధవారం హిందూపురం రావటంతో, సీపీఐ నాయకులును ముందస్తుగా పోలీసులు ఉదయమే అరెస్ట్ చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, ప్రత్యేక హోదా ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ కంపెనీలకు అప్పజేప్పటం సిపిఐ వ్యతిరేకిస్తున్నదన్నరు. అదాని అంబానీ మధ్యలో ప్రధాని కార్పొరేట్ కంపెనీలకు, కేంద్ర ప్రభుత్వం ఉడిగం చేస్తున్నదని వారి ఆదాయాలు ఈ తొమ్మిది సంవత్సరాల్లో వంద రెట్లు పెరిగాయని, సామాన్య పేద ప్రజల ఆదాయం రోజు రోజుకు తగ్గిపోతున్నదని, దీనికి తోడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల పైన విపరీతమైన భారాలు మోపుతున్నారని, నోట్ల రద్దు చేసి నల్లదానం తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలోకి 15లక్షలు వేస్తామంటూ,దేశ ప్రజలను మోసం చేశారని, కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తూ రాయలసీమను ఎడారి చేస్తున్నా రని, రాయలసీమ బిజెపి నాయకులు ఎందుకు దీనిపైన మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఆనాడు 32మంది బలిదానంతో పాటు 67మంది కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు రాజీ నామాతో సాధించిన ఫ్యాక్టరీని పోస్కో కంపెనీకి ప్రైవేటుపరం చేయటాని తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయకుండా సవితి ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలన్నారు. ఈకార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకుడు బాబు, పట్టణ కార్యవర్గ సభ్యులు వెంకటేశప్ప , చలపతి, ఫక్రుద్దీన్, జబిఉల్లా పాల్గొన్నారు.

యోగ మన భారతీయ వారసత్వ సంపద

విశాలాంధ్ర - ధర్మవరం : యోగ మన భారతీయ వారసత్వ సంపదని,

ఆరోగ్యానికి ఒక అమృతంగా యోగ పనిచేస్తుందని సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు ముఖ్యఅతిథి సత్రశాల ప్రసన్నకుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. సత్రశాల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మనసు, శరీరం ఏకం చేయడమే యోగా అని, ప్రతిరోజు మనకున్న అనుకూలమైన సమయంలో ధ్యానానికి, యోగ చేయడానికి సమయం ఉపయోగిస్తే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. తదుపరి యోగా సాధకులు అబ్బురపరిచే విధంగా యోగా విన్యాసాలు, తేలికపాటి ఆసనాలు చేస్తూ, చేయిస్తూ,అందరినిఆకట్టుకున్నారు.ప్రధానోపాధ్యాయురాలురాజేశ్వరి, బ్రహ్మ కుమారీస్ రాధా, హిందీ పండిట్ వేణుగోపాల్, ధర్మవరం యోగ అసోసియేషన్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు గాజులసోమేశ్వర్‌రెడ్డి, ఆదినారాయణ, సీనియర్ యోగా మాస్టర్ లక్ష్మయ్య, గురూజీ, యోగ ఆర్గనైజర్ నరసిం హులు, యోగా సాధకులు, ప్రజలు, విరివిరిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

సేవా భారతి ఆధ్వర్యంలో వేడుకలు...: పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులుగా విభాగ్ సేవా ప్రముఖ శంకరానంద విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్, ఆలయ ధర్మకర్త మేటికల కులాయప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు యోగాసనం వలన కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. యోగా అనేది నేడు భారతీయ వారసంపద అయిందని, ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఎంతో ప్రాముఖ్యత తో పాటు మంచి గుర్తింపు లభించింది అన్నారు. యోగాను అభ్యసించడంలోనే ప్రతి ఒక్కరికి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించడానికి దోహదం చేసేది ఒక్క యోగా మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సేవా ప్రముఖు సభ్యులు, యోగ అభ్యాసకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోగ్య ఔషధమే యోగా సాధన... ఏపీడి.. వెంకటాచలపతి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రతి మనిషికి ఆరోగ్య ఔషధమే యోగా సాధన అవుతుందని, ఉపాధి హామీ కూలీ లు తమకు అనుకూలమైన సమయములో యోగాలు సాధన చేయాలని ఏపీడి వెంకటాచలపతి, ఎంపీడీవో సౌజన్య కుమారి తెలిపారు. బుధవారం నిర్మించిన అమృత్ సరోవర్ పాండ్ వద్ద ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను ఉపాధి కూలీలు మామిళ్ళపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం విద్యార్థులు యోగాసనాలు ప్రదర్శించారు.వెంకటా చలపతి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా, యోగాను తప్పక అభ్యసించాలని తెలిపారు. మానసిక ఒత్తిళ్లకు గురైనవారు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి బయట పడాలంటే యోగా ఒక్కటే మార్గమని తెలిపారు.పాఠశాల పీడీ వెంకట శివారెడ్డి, ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి, జేఈ నాగేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పార్కులో యోగా దినోత్సవ వేడుకలు...: పట్టణంలోని పీఆర్టీ వీధిలో గల ఆదర్శ పార్కులో వ్యవస్థాపకులు భీమిశెట్టి కృష్ణమూర్తి గౌరవాధ్యక్షులు చిన్న ప్రకాష్ వారి ఆధ్వర్యంలో తొమ్మిదవ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. యోగా సాధకులచే వివిధ యోగా ఆసనాల ప్రదర్శన కూడా ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగా సాధకులు పదిమందికి నేర్పడం వలన అది మంచి కార్యము అవుతుందని, నేడు ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఎంతో మంచి ప్రాధాన్యత కలదని, వయస్సుతో నిమిత్తం లేకుండా ఎవరైనాను యోగాను అభ్యసించవచ్చునని తెలిపారు. రంగన్న కుమారస్వామి, నాగార్జున,, దండు నాగభూషణ, తారకరాం, శ్రీనివాస్,నాగరాజు,అడ్వకేట్ హేమంత్ కుమార్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గోరంట్ల : గోరంట్ల పట్టణంలో సిద్ధ సమాధి యోగా గురువులు సురేష్ మరియు భక్తవత్సలం గ్రామ వికాస్ సమితిల ఆధ్వర్యంలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాసవి మహల్ దగ్గర నుండి ర్యాలీ ప్రారంభమై మాధవరాయుని దేవాలయం వరకు కొనసాగించి, అక్కడ మాధవరాయుని దేవాలయంలో యోగా గురువులు సురేష్ ప్రాణాయమ, ఆసనాలు, సామూహిక సూర్యనమస్కా రాలు, ధ్యానం చేయించారు. రిగిన సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులు గా గ్రామ వికాస్ సమితి ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ తిరుపతయ్య, మాధవరాయ ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రా రెడ్డి , రిటైర్డ్ ఎమ్మార్వో చలపతి, డాక్టర్ రవితేజ, దామోదర్ రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, పెద్దలు రత్నయ్య శెట్టి, మురళి, చంద్ర, జవులి లక్ష్మీనారాయణ, శంకర నారాయణ, రమేష్ టీచర్స్ ఆదినారాయణ, ఈశ్వర్ రెడ్డి, ధనుంజయ, రజిత రమేష్, లక్ష్మీనారాయణ, పుష్ప, వెంకటేష్, రామచంద్ర నాయక్ హాజరయ్యారు.

ధర్మవరం : ఆధునిక జీవన విధానములో యోగాకు ఎంతో ప్రాముఖ్యత కలదని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు బుధవారం అంతర్జాతీయం యోగా దినోత్సవం వేడుకలను అధ్యాపకులు, విద్యార్థుల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగము ఎన్ఎస్ఎస్ అండ్ ఎన్సిసి విభాగాలు కలిసి నిర్వహించారు. తదుపరి అధ్యాపకులతో పాటు విద్యార్థులు కూడా కలిసి పలు యోగ ఆసనాల యొక్క ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా ఆరోగ్యంతో పాటు ఫిట్నెస్ను కూడా అద్భుతంగా మార్చుతుందని, రోజువారి జీవనంలో యోగా ఒక భాగం కావాలని, ప్రతి ఒక్కరూ యోగాను అభ్యసిస్తే ఆరోగ్యముగా ఉంటారని తెలిపారు.ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీముల్లా, కిరణ్ కుమార్, పావని, పుష్పావతి, గౌతమి, స్వామి తో పాటు బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యశోద కాన్సెప్ట్ స్కూల్లో వేడుకలు..: పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను డైరెక్టర్ పృథ్వీరాజ్ విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను, ఆవశ్యకతను విద్యార్థులకు వారు తెలియజేశారు. యోగాసనాల యొక్క ప్రదర్శన కూడా అందరిని ఆకట్టుకుందని, యోగ చేయడం వలన శారీరిక, మానసిక, ఉల్లాసము, జ్ఞాపక శక్తిని చురుకుదనాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ప్రిన్సిపాల్ అను, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ, బోధనేతర బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ మ్యానిఫెస్టో గూర్చి ప్రజలకు అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-ధర్మవరం : తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన టిడిపి మేనిఫెస్టో పై ఇంటింటా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, చైతన్యవంతం చేయాలని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీరు ఏడవ వార్డులో టిడిపి ప్రవేశ పెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోను ప్రారంభించారు. తొలుత శివాలయంలో, తిక్క స్వామి గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ ఇంటింటా తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గూర్చి వివరించారు. వాడు ప్రజలు కూడా పరిటాల శ్రీరామ కు ఘన స్వాగతం పలికారు. తదుపరి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తుకు టిడిపి గ్యారెంటీగా ఉంటుందని, అన్ని వర్గాల గురించి ఆలోచించిన తర్వాతనే ఈ మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. ఇక ప్రజలే ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటా కరపత్రాలను కూడా పంపిణీ చేసుకుంటూ వెళ్లారు. ముఖ్యంగా మహిళల గురించి రూపొందించిన ప్రతి నెల ఎంతో ఉపయోగపడుతుందని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా ఉంటుందని వారు తెలిపారు. కమతం కాటమయ్య, పురుషోత్తం గౌడ్, పరీసే సుధాకర్, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మారుతి స్వామి, అంబటి సనత్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

యువత ధ్యానాన్ని ప్రసాదించుకోవాలి

విశాలాంధ్ర - లేపాక్షి : ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మానసికంగా ఉల్లాసంగా శరీరకంగా దృఢంగా ప్రశాంత ఆరోగ్యంతో జీవించాలంటే యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని కేంద్ర టెలి కమ్యూనికేషన్ సహాయ శాఖ మంత్రి దేవాసిన్ చౌహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం తపాలా శాఖ ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని లేపాక్షిలో ఘనంగా నిర్వహించారు. నంది సమీపంలోని ఆవరణంలో ప్రజలతో కలిసి కేంద్రమంత్రి యోగాసనాలు వేశారు. యోగా దినోత్స వం పురస్కరించుకొని కేంద్ర మంత్రి దేవాసిన్ చౌహన్, బిజెపి జాతీయ కార్యదర్శి సునీల్ దియేధర్‌లు మాట్లాడుతూ పూర్వం అత్యంత శక్తివం తంగా మానవుడు శరీరాన్ని దృఢత్వాన్ని ఏర్పరచుకోవడానికి యోగాతో పాటు ధ్యానాన్ని నియమ నిబంధనలతో అలవర్చుకోవడంతో అప్పట్లో ఆరోగ్యవంతులుగా జీవించారని.రాష్ట్ర మహిళా మోర్చ నాయ కురాలు సురతి సురాతిని, సబ్ కలెక్టర్ కార్తీక్ ,పోస్ట్ మాస్టర్ జనరల్ డివిఎస్ ఆర్ మూర్తి, డైరెక్టర్ పోస్టల్ సర్వీస్ జగదీష్ పాయ్, ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కెవి కుమార్‌బాబు, హిందూ పురం పోస్టల్ సూపర్డెంట్ బాల సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షు డు వజ్ర భాస్కర్ రెడ్డి, డీఎస్పీ కంజక్షన్, తహసిల్దార్‌బాబు, రూరల్ సీఐ వేణుగోపాల్, ఎస్సైమునీర్‌అహ్మద్,బీజేపీమండలఅధ్యక్షుడుబద్రి,యోగాగురువులు,అధికారులు, పాల్గొన్నారు.